మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 14 నవంబరు 2024 పేజీలు 8

- వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## రైతుల వివరాలను వెంటనే నమోదు చేయాలి

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్లైన్ ప్రోక్యుర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టం (ఒపిఎంఎస్)లో రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కోట కద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మన్యంకొండ స్టేజి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు, సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఒపిఎంఎస్‌లో నమోదు చేసి 48 గంటల్లో రైతులకు చెల్లింపులు చేయాలని పౌర సరఫరాల శాఖ డి.యంను ఆదేశించారు. సన్న ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు బోనస్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారి నిఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు పౌర సరఫరాల సంస్థ డి. యం. ఇర్ఫాన్,జిల్లా సహకార అధికారి శంకరా చారి,సహకార అడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు ఉన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన కలెక్టర్ మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ 42 వ వార్డ్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే( సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే)ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్యూ మరేటర్ సర్వే చేస్తున్న తీరును, వివరాలు నమోదు ఏ విధంగా చేస్తున్నారు. ఒక కుటుంబంకు ఎంత సమయం తీసుకుంటున్నారు తదితర విషయాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సర్వే వివరాలు నమోదులో జాగ్రత్తగా కోడ్‌లు, వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





వరి అమ్మిన రైతుకు సకాలంలో

## డబ్బులు అకౌంటుకు జమ

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ ఆకస్మిక తనికి



**కొత్తకోట మేజర్‌న్యూస్:** ఉమ్మడి కొత్తకోట మండలంలో రైతులు కష్టించి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర శాఖ అధికారి డైరెక్టర్ వి.ఎస్. ఎన్.వి. ప్రసాద్ ఆకస్మిక తనికి చేశారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలుగ నీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మదనాపూర్ లోని ఐ.కే.పి వరి కొనుగోలు కేంద్రాన్ని, తిర్మలయపల్లి, కొత్తకోటలో పి.ఏ.సి.ఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలని అన్నారు. ముఖ్యంగా రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని, దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన రైతుకు డబ్బులు వారి ఖాతాలో జమ అయినాయా అని ఆరా తీయగా డబ్బులు జమ చేయడం జరిగిందని నిర్వాహకులు సమాధానం ఇచ్చారు. ఒక రైతు ఫోన్ నెంబర్ ఇవ్వండి అని మిగతా 2లో

## మెగా కృష్ణారెడ్డి సంస్థలను సీజ్ చేయాలి

- హామీల అమలులో ప్రభుత్వం విఫలం
- మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ఐదు వేల కోట్లకు పైగా అవినీతికి పాల్పడిన మెగా కృష్ణారెడ్డి సంస్థను సీజ్ చేయవలసిన ప్రభుత్వం నారాయణపేట మక్తల్ ప్రాజెక్టును కట్టబెట్టడం దారుణమని కాగ్ నివేదికపై గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మరియు స్పీకర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి ప్రజల సొమ్మును కాపాడేందుకు పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. ప్రజల సమస్యలను గుర్తించడంలో వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. డిసెంబర్ 7న ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల పై మరియు నిధుల ఖర్చుపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అవినీతిని అరికడితే అమెరికా కన్నా అభివృద్ధిలో ముందు ఉంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు అర్థం రవి బాలా గౌడ్ లక్ష్మయ్య అర్జునయ్య సత్యం అహ్మద్ వెంకటస్వామి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

## అరెస్టు అనైతికం

- మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్:** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం, అనైతికమని మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వడానికి ముందు నుంచి కూడా లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల తండా, దుద్యాల, పోలేపల్లి, హకీమ్ పేట గ్రామస్తులు వ్యతిరేకం వ్యక్తం చేస్తూ వస్తున్నారని ఆయన అన్నారు. అందులో భాగంగా ఆయా గ్రామాల రైతులు నాలుగు నెలలుగా నిద్రహారాలు మాని స్వచ్ఛందంగా ధర్నాలు, ఆందోళనలు వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగిందని అన్నారు. ఆయా సందర్భాల్లో ఒక ప్రజాప్రతినిధిగా, ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డి రైతులకు మద్దతు తెలిపి సంఘీభావం కూడా తెలియజేయడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా బాధితుల తరపున పాద యాత్ర కూడా చెప్పట్టేందుకు శ్రీకారం చూడితే కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో బలవంతంగా పోలీసులు అడ్డుకోని పోలీసు స్టేషన్ కు తరలించి పాదయాత్రను భంగం చేశారని అన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు వల్ల భూములు కోల్పోయే వారి తరపున పోరాట సమితి నాయకుడి కాల్ లిస్టులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి 42 సార్లు మాట్లాడినట్లుగా కాంగ్రెస్ నాయకులు - పోలీసు అధికారులు చెబుతూ, అధికారులపై దాడి కేసులో పట్నం నరేందర్ రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ రోజు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. పోలీసులు వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసైగల్లో పనిచేస్తున్నారని, అందుకు నిదర్శనమే అధికారులపై దాడి ఘటనలో ఎంతటి పెద్దవారు ఉన్నా వదిలిపెట్టేది లేదని నిన్న రాత్రి ఢిల్లీలో ముఖ్యమంత్రి చెప్పడం ఈరోజు ఉదయమే 'జీ హుజూర్' అంటూ పోలీసులు ఆచరణలో పెట్టడం వెంట వెంటనే జరిగిపోయాయని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు, ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యే అయినా పట్నం నరేందర్ రెడ్డికి ఆ ప్రాంత వాసులు తమ సమస్యలను ఫోన్లో తెలియ చేస్తుంటారని అందులో భాగంగానే ఫార్మా బాధితులు కూడా గత నాలుగు నెలలుగా ఫోన్లో తమ సమస్యలు చెబుతుండవచ్చునని, న్యాయబద్ధంగా చేస్తున్న తమ ఆందోళనకు మద్దతు తెలియజేయాలని కోరి ఉండవచ్చుని అంతమాత్రానా అధికారుల మిగతా 2లో

## అరెస్టు అనైతికం

(మొదటి పేజీ తరువాయి)

దాడి వెనుకల పట్నం నరేందర్ రెడ్డి ప్రోత్బలం ఉందని చెబుతూ అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గ సమస్యలపై, ముఖ్యంగా ఫార్మా బాధితుల తరఫున ఎప్పటికప్పుడు ప్రజల తరఫున గళం ఎత్తుతున్న పట్నం నరేందర్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేని ఫోర్ బ్రదర్స్ నయనా, భయనా బెదిరించి వచ్చే ఎన్నికల్లో తమకు ప్రధాన ప్రత్యర్థి గా నరేందర్ రెడ్డి పోటీలో ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఉందని ఆరోపించారు. ఎక్కడైనా గాని ఏవైనా కంపెనీలు ఏర్పాటు చేయాదలిస్తే, ఆయా కంపెనీల యజమానులే వారికి కావాల్సిన భూములను వారే స్వయంగా రైతులకు నచ్చ చెప్పి వారి పూర్తి ఆమోదంతోనే తమకు కావలసినంత భూములను తీసుకొని ఆయా భూముల్లో కంపెనీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కానీ కొడంగల్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ కోసం ప్రభుత్వమే దగ్గర ఉండి అధికారులతో ఒత్తిడి చేయించి రైతుల నుంచి బలవంతంగా భూములు ఇప్పించేందుకు ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, మాగనూరు మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి,కృష్ణారెడ్డి,ఈశ్వర్ యాదవ్, శివారెడ్డి, సాగర్, తదితరులు పాల్గొన్నారు

## డబ్బులు అకౌంటుకు జమ

(మొదటి పేజీ తరువాయి)

అడిగి డైరెక్టర్ నేరుగా రైతుతో ఫోన్ లో మాట్లాడారు. అమ్మిన ధాన్యానికి త్వరగానే డబ్బులు జమ అయ్యాయి అని రైతు సమాధానం ఇవ్వడంతో డైరెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సుగురు గోదాము ను సందర్శించి ధాన్యం నిల్వకు ఉన్న అవకాశాలు, నిల్వలను పరిశీలించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్ , డిసిఓ ప్రసాద్ రావు , మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి , చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి , పరశురాం , డైరెక్టర్లు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీవీఎస్ ఎక్సెల్ ను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

**కొత్తకోట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అమడబాకుల గ్రామం జాతీయ రహదారి 44 పై మంగళవారం గుర్తు తెలియని వాహనం టీవీఎస్ ఎక్సెల్ ను ఢీకొనగా రక్త గాయాలైన సంఘటన బుధవారం లేటుగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు భార్య ఎలుక మంగమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపిన సమాచారం ప్రకారం పెబ్బేరు మండలం వైశాఖపురం గ్రామానికి చెందిన ఎలుక మన్యం అందాజ మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తన కూతుర్ని చూసేందుకు కొత్తకోట పట్టణానికి టీవీఎస్ ఎక్సెల్ టీఎస్ 32 ఈ 5704 టూవీలర్ వాహనం నడుపుకుంటూ వస్తుండగా కర్నూల్ నుండి హైదరాబాద్ వస్తున్న గుర్తు తెలియని వాహనం ఎక్సెల్ ని ఢీకొనగా రక్తదాలైన టూవీలర్ వాహనదారు కాలుకు రక్త గాయాలు కాగా అంబులెన్స్ లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లుగా పేర్కొన్నారు.

## నేడు కొన్ని గ్రామాలలో విద్యుత్ నిలిపివేత

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని విద్యుత్ మరమ్మత్తుల కారణంగా కొల్లూరు సబ్ స్టేషన్ ఆగిర్యాల ఫీడర్ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు,కొల్లూరు ఫీడర్ మధ్యాహ్నం 02:00 గంటల నుండి 06:00 గంటల వరకు తీగలపల్లిలోఉదయం 09: 00గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు,కాకర్లపహాడ్ ఫీడర్ మధ్యాహ్నం 02:00 గంటల నుండి 06:00 వరకు,గురుకుంట ఫీడర్ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు,రుక్కంపల్లి ఫీడర్ మధ్యాహ్నం 02:00 గంటల నుండి 06 గంటల వరకు,కారుకొండలో ఖానాపూర్ ఫీడర్ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు,పత్తేపురం ఫిడర్ మధ్యాహ్నం 02:00 గంటల నుండి 06:00 వరకు కరెంట్ నిలిపివేస్తున్నట్లు,ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఏఈ సంతోష్ తెలిపారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

**పాలమూరు మేజర్ న్యూస్:** జాతీయ 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నేటి నుండి మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు వంటివి పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యావంతులు, మేధావులు, పుస్తక ప్రియులు, సాహిత్యభి మానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజు వారిగా జరిగే కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



### మౌలిక సదుపాయాల కల్పనలో

# ప్రజాప్రతినిధులు వైఫల్యం

- ప్రజల సొమ్మును పనుల రూపంలో వసూలు చేసే ప్రభుత్వం వద్ద నిధులు కరువు
- కాలనీవాసుల సొంత డబ్బులతో డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికార యంత్రం





**కొత్తకోట మేజర్ న్యూస్:** ప్రజల సొమ్మును పనుల రూపంలో వసూలు చేసే ప్రభుత్వాలు.. ప్రజా సమస్యల పరిష్కారానికి మౌలిక వసతుల కల్పనకు నియమితులైన పాలకులు ప్రజా అభివృద్ధి సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని కొత్తకోట పట్టణ ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలోని నాలు గో వార్డులోని సింగిల్ విండో కార్యాలయం సమీపంలో డ్రైనేజ్ సమస్యతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొం టున్న కాలనీవాసులు గత పది సంవత్సరాలుగా డ్రైనేజ్ కాలువ నిర్మించాలని రహదారి సౌకర్యం కల్పించాలని పాలకులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల వెళ్ళు విద్యార్థులు డ్రైనేజ్ కాలువ దాటలేక ఇబ్బందులు పడుతూ గాయాలకు గురవుతున్నారని తెలిపారు. ఇట్టి సమస్య పరిష్కారానికి కాలనీవాసి అయిన టెంకాయల బుజ్జి మున్సిపల్ చైర్మన్ భర్త పొగాకు విశ్వేశ్వర్‌ను, కమిషనర్ కు తెలుపగా ప్రస్తుతం బడ్జెట్ లేదని అవసరమైతే మీ సొంత డబ్బులతో ఖర్చు చేసి డ్రైనేజీ నిర్మించుకోవాలని.. ప్రభుత్వం ద్వారా బిల్లు అయ్యేందుకు చూస్తామని కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ పట్టణంలో నాలుగో వార్డులోనే అత్యధిక ఇంటి టాక్సు వాటర్ బిల్లులు వసూలు చేస్తున్న అధికారులు. వార్డు అభివృద్ధికి ఏమాత్రం శుద్ధ చూపడం లేదని అన్నారు. ప్రభుత్వ అధికారులతో ప్రజా ప్రతినిధులతో విసుగు వేసారిన కాలనీవాసులు.టెంకాయల బుజ్జి మరికొందరి సహకారంతో సొంత డబ్బులతో డ్రైనేజీ పనులు చేపట్టారు.

## గురుకులాల జోనల్ క్రీడల్లో రాణించిన విజేతలు వీరే





**లింగాల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల క్రీడామాయదానంలో గురుకులాల పదో జోనల్ క్రీడలు మూడవరోజు బుధవారం హొరాహొరిగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రిన్సిపాల్ బాలస్వామి చర్యలు తీసుకున్నారు. క్రీడా మైదానంలో క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వివిధ క్రీడల్లో రాణించి విజేతలు కలిగించిన విద్యార్థులైన క్రీడాకారుల వివరాలను జోనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదిబాబు ప్రకటించారు.అండర్-19 విభాగం ఫుట్ బాల్ విజేత వీపనగండ్ల, రన్నర్ గా బాలనగర్ గెలపొందాయి. 4ఐ100 రిలే పోటీలో మొదటి స్థానం లింగాల, రెండవ స్థానం జెపి నగర్, మూడవ స్థానంలో గద్వాల నిలిచింది. బాల్ బ్యాట్మెంటన్ పోటీలో విజేతగా ఇటిక్యాల, రన్నర్ గా లింగాల జట్టు గెలుపొందాయి. హై జంపు క్రీడలో ప్రథమం ఉదయ్ కిరణ్ (లింగాల), ద్వితీయ చరణ్ (దామరగిద్ద), తృతీయ దినేష్ (గద్వాల), అండర్- 17 యందు 100మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం మల్లేష్ నాయక్ (జెపి నగర్), ద్వితీయ స్థానం అరుణ్ (ఐజ), తృతీయ స్థానం శివకుమార్ (మదనాపురం) నిలిచారు. 4ఐ100 మీటర్ల రీలే పోటీలో ప్రథమ స్థానం జెపి నగర్, ద్వితీయ స్థానం మదనాపురం, తృతీయ స్థానం అచ్చంపేట గెలుపొందారు. బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో విజేతగా ఇటిక్యాల,రన్నర్ గా లింగాల నిలిచాయి. హై జంప్ యందు ప్రథమ స్థానం దిల్షన్ (జెపి నగర్) ద్వితీయ స్థానం కిరణ్ కుమార్ (బాలనగర్) తృతీయ స్థానం గణేష్ (లింగాల) అండర్ -14 విభాగం హై జంప్ లో ప్రథమ స్థానం వినయ్ కుమార్ (అచ్చంపేట) ద్వితీయ స్థానం ప్రవీణ్ (అచ్చంపేట) తృతీయ స్థానం రామ్ చరణ్ (జెపి నగర్) 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం విశాల్ (మదనపురం) ద్వితీయ స్థానం రామ్ చరణ్ (జెపి నగర్) తృతీయ స్థానం శ్రీరామ్ నాయక్ (లింగాల) నిలిచారు.

## పలు గ్రామాలలో ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గురుకుంట,చౌడూర్,స్థానిక మండల కేంద్రంలలో నిన్న బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య, ఏఈ కృష్ణ కిషోర్,డిసిసి జనరల్ సెక్రెటరీ బండ్ల రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, వాసు యాదవ్, నవాజ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అజార్ అలీ, రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటేష్ యాదవ్, కుమార్, సిర్పసత్యం, నీల్య నాయక్, నీలకంఠ, ఏపిఎం జీవరత్నం,ఆయా గ్రామాల మహిళా సమైక్య సభ్యులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ నాటక సమాజ సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులుగా డి.రాములు



**పామూరు మేజర్ న్యూస్:** తెలంగాణ నాటక సమాజ సమాఖ్యజిల్లా ఉపాధ్యక్షులుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన డి.రాములు ఎన్నికయ్యారు.సురక్ష పోలీసు కళాబృందం లో పని చేస్తూ పోలీస్ శాఖ చేపట్టే ప్రతి అవగాహనా కార్యక్రమం లో ఆయన ప్రత్యేకత సంపాదించుకున్నారు. ఆయా సందర్భాల్లో పలు సామాజిక అంశాల పట్ల పాటలు పాడుతూ ప్రజల్ని చైతన్యవంతం చేస్తున్న డి రాములు తెలంగాణ నాటక సమాజ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల కళాకారులు, రచయితలు, కవులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల మహబూబ్ నగర్ పట్టణంలో వివిధ భజన సంస్థలు, నాటక సంస్థల సహకారంతో సత్య హరిచంద్రనాటకాన్ని మహబూబ్‌నగర్ పట్టణంలో ఇచ్చిన ప్రదర్శనకు ఆయన సమన్వయకర్తగా వ్యవహరించారు.

## నేడు బాలల దినోత్సవం : జిల్లా సంక్షేమ అధికారి జరీనా భాను



**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రపంచ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మహబూబ్నగర్ కలెక్టరేట్ సముదాయం ఆవరణలో బాలల దినోత్సవాన్ని నిర్వహించ నున్నామని జిల్లా మహిళా శిశు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి జరీనా భాను తెలిపారు. బుధవారం ఆమె సూర్య దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించామని, నేడు జరిగే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ విజయేందిర బోయి, ఇతర శాఖల అధికారులు హాజరుకానున్నారని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నాము

### - వేపూర్ రాములు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** మినిమం ఇన్వెస్టిగేషన్ చేయకుండా కొడంగల్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డినీ అరెస్టు సరియైన పద్ధతి కాదని అడుగడుగునా బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేయ్యడం హేయమైన చర్య అంటూ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వేపూర్ రాములు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ సైన్యం బయలుదేరితే అక్రమ అరెస్టులు చేయడానికి జైలు సరిపోవు రేవంత్ రెడ్డి మాకు కొట్లాట కొత్త ఏం కాదని నియంత పాలనలో తెలంగాణ ప్రజలు ఎంత కోల్పోతున్నారు గమనిస్తూ ఉన్నారు గుర్తించుకో మీ పాలనకు చెమ్మర్గీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. అని అన్నారు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేపూరు.రాములు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు అక్రమ అరెస్టుల ను ఆపాలని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలను కలుపుకొని ప్రజా ఉద్యమ చేపడతామని హెచ్చరించారు.

## ఐకెపి సెంటర్‌ను సందర్శించిన దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనా పురం మండలంలో ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన కొం డా ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే వరి కొనుగోలు ప్రారంభించి 500 రూపాయలు అదనంగా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐకేపీ సెంటర్లో ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు లక్షకు పైగా సంచులు అవసరం ఉన్నప్పటికీ 5000 సంచులు మాత్రం వచ్చాయని అధికారులు చెప్పారు. కానీ అవి కూడా రైతులకు ఎవరికి ఇవ్వకుండా అధికార పార్టీ నేతలు తమకు అనుకూలమైన వారికి ఇచ్చుకుంటున్నారు వారు చెప్పిన14% రైతులతో కూడా ధాన్యం కొనుగోలు చేయలేదు. వెంటనే వరి కొనుగోలు ప్రారంభించకపోతే రైతుల పక్షాన నిలబడి ఆందోళన చేస్తామని కొండ ప్రశాంత్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ దేవరకద్ర మండలాధ్యక్షుడు కృష్ణంరాజు, భూత్ అధ్యక్షులు వడ్డె రాజు, సంజీవ్ కుమార్, తిరునాయపల్లి కుర్మన్న, రవి కుమార్,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

### - జిల్లా భీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** కో0డగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మార్నింగ్ వాకింగ్ చేస్తుండగా అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని నారాయణపేట జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దూద్యల మండలంలో జరిగిన సంఘటనలు మాజీ ఎమ్మెల్యేకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు అయినంక సమస్యల గురించి కార్యకర్తలు మాట్లాడితే ఏమైందని వారు తెలియజేశారు. గ్రామాలలో ఉన్న బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు అక్రమ అరెస్టులకు భయపడరని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - బి.ఎస్.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను, నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బివిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు బుధవారం బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో మండలపరిధిలోని కార్వంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పైన చిన్న చూపు చూపిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదిలో పై కప్పు పెచ్చులు ఊడి కిందపడుతున్న ఇప్పటికీ జిల్లా విద్య అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరమని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు అంతా పేద, మధ్యతరగతి,వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులే వీరు రైతుల పిల్లలు, కూలీల పిల్లలు,రెక్క ఆడితే డొక్కాడని పెద విద్యార్థులు వసతులు కరువయ్యాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించడం ఈ ప్రభుత్వాలకు పట్టదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో చేతులు దులిపి వేసుకున్నది,కాబట్టి నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం అయిన పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల ఆలోచించి ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కనీసం మైనర్ రిపేర్లు అయినా చేయించి విద్యార్థులకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని ఆయన అన్నారు. లేని యెడల అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు సాయిబాబు, నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించిన ఐకేపీ అధికారులు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ఐకెపి అధికారులు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు రైతులు నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే కూచకుల్ల రాజేష్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ గా క్వింటాల్కు 500 రూపాయల చొప్పున మరియు ఒక క్వింటాల్కు మద్దతు ధర 2320 రూపాయలుగా బి గ్రేడ్ 2300 నిర్ణయించారు. రైతులు మోసపోకుండా దళారులకు అమ్మకుండా దగ్గరలో ఉన్న ఐకెపి సెంటర్ల ద్వారా తేమ శాతం తక్కువ ఉండే విధంగా సెంటర్ కు తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు గీత కాంగ్రెస్ నాయకులు కొండ నాగేష్ మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ జబ్బర్ ఐకెపి ఏపిఎం శ్రీనివాసులు సీసీ రాములు వివో ఏ రామస్వామి పంచాయతీ సెక్రటరీ శశికళ మరియు కొండ గణేష్ చిన్న రాయుడు వేముల నాగరాజు చిక్కొండ రాములు బీరయ్య రాములు రమేష్ నలవిందర్ బాల పేరు సలాం ఉషమ్మ శాంతమ్మ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల కోసమే అవగాహన సదస్సు

### - డిస్టిక్ చీఫ్ లీగల్ ఎయిడ్ అడ్వైజర్ పుట్టపాగ రఘుపతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** బాలల హక్కుల పరిరక్షణ కోసమే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనిచేస్తుందని డిస్టిక్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి అన్నారు. న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బోయపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల కార్మిక చట్టం ప్రకారం 14 ఏళ్ల లోపు పిల్లలు పనిలో ఉండొద్దన్నారు. చట్టాల పట్ల సరైన అవగాహన లేనందున ఎంతోమంది బాలల బంగారు భవిష్యత్తు బుగ్గి పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అభం శుభం ఎరుగని బాలికలపై అఘాయిత్యాలు చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. బాలికలపైన జరుగుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాల కార్మిక వ్యవస్థ అభివృద్ధికి ఆటంకం అన్నారు. విద్యార్థులకు గుడ్ టచ్, బాడ్ టచ్ ల పట్ల అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చిన్న పిల్లలు బడికి వెళ్లకుండా ఎక్కడైనా పనిలో ఉన్నట్లు తెలిస్తే ఉపాధ్యాయులకు తెలియజేయాలని, గుర్తు తెలియని వ్యక్తులు చాక్లెట్లు, బిస్కెట్లు ఆశ చూపి మోసం చేసే అవకాశం ఉంటుందని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన శ్రద్ధగా విని బాగా చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవ అధికార సంస్థ ప్రతినిధులు, న్యాయవాదులు యోగేశ్వర రాజు యాదవ్, మల్లారెడ్డి,వినోద్ కుమార్, ప్రధానోపాధ్యాయులు మాధవి, బోయపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు రవిబాబు, జ్యోతి, సువర్ణ, బాలకోటి, కురుమూర్తి ప్రాథమిక పాఠశాల,బోయపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా నిన్న బుధవారం నవాబుపేట్ మండల పరిధిలోని పోమాల్ గ్రామంలో కొనసాగుతున్న కుటుంబ సర్వేను మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లతో మాట్లాడి సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మండలంలో సర్వే కోసం ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.ఎన్ని కుటుంబాలు సర్వే పూర్తి చేశారు తదితర వివరాలను ఆరా తీశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివరాలు సేకరించాలని,సర్వేను ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతీ కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని అన్నారు.తదనంతరం నవాబుపేట్ ఎంపీపీ కార్యాలయంలో రోజువారీగా సేకరించిన సర్వే కు సంబంధించిన వివరాలను పరిశీలించారు.ఆయన వెంట తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ బద్రు నాయక్, ఎంఈఓ, నాగ్య నాయక్,ఆర్ఐ ప్రవీణ్,పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎన్యుమరేటర్ (టీచర్) సదాశివ, గ్రామపంచాయతీ సిబ్బంది నరసింహులు, శ్రీశైలం, రామకృష్ణ, గ్రామప్రజలు రామకృష్ణ మల్లికార్జున్, స్వామి, జంగయ్య, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రకటన

జుర్రు చంద్రయ్య, తండ్రి జుర్రు బాలయ్య గ్రామము పాలకొండ జిల్లా మహబూబ్నగర్ చెందిన వ్యక్తి భూమి సర్వేనెంబర్18 - రు 1లో 0.1350 విస్తీర్ణం గలదు విక్రయించడానికి భూమి సిద్ధంగా ఉన్నది. ఇట్టి భూమిని మహబూబ్ నగర్ కు చెందిన బలరాం తండ్రి దేవరాం, హీర్యా నాయక్ తండ్రి పుల్య నాయక్ వారు ఇష్టపూర్వకంగ కొనడానికి వారు ముందుకు వచ్చారు. పైన తెలిపిన భూమికి ఎలాంటి తగాదాలు కోర్టు సమస్యలు ఉన్న ఈ కింది నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని వారు కోరుచున్నారు. అదేవిధంగా ఎవరైనా మాభూమిఅన్ని వచ్చి దగాదాలు చేస్తే మేము సహకరించము అట్టి భూమిని మేము కొనుగోలు చేసుకుని రిజిస్టర్ చేసుకుంటాము. మాపై దయచేసి తెలిపిన మా ఫోన్ నెంబర్లు కు ఫోను చేసి సహకరించాలని కోరుచున్నాము.
**9545921202, 990662215**

సూర్య
www.suryaa.com
గురువారం
14 నవంబరు 2024

## రాష్ట్ర బ్యాడ్మింటన్ జట్టుకు మేనేజర్‌గా ఎల్.రవికుమార్



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకు జరిగే జూనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ (అండర్-19) చాంపియన్ షిప్‌లో పాల్గొనే తెలంగాణ బ్యాడ్మింటన్ జట్టుకు జిల్లా కేంద్రానికి చెందిన ఎల్.రవికుమార్ మేనేజర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ తెలంగాణవారు ఉత్తర్వులు జారీ చేశారు. రవికుమార్ సీనియర్ క్రీడాకారుడిగా పలు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్నారు. తొలిసారిగా ఆయన రాష్ట్ర జట్టుకు మేనేజర్‌గా నియమితులయ్యారు. అదే విధంగా రవికుమార్ మహబూబ్ నగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ తెలంగాణకు సంయుక్త కార్యదర్శిగా ఉన్నారు. రవికుమార్ మేనేజర్‌గా ఎంపికకావడంపై మహబూబ్ నగర్ జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. శ్యాంసుందర్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, గుద్దేటి శివప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి సాదత్ ఖాన్, విజయ రెడ్డి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలం లోని నేడు 33/11 కె వి కానుకుర్తి లైన్ మరమ్మతు పనులు కారణంగా 33/11 కె వి లోకుర్తి సబ్ స్టేషన్ పరిధిలోని ఆశన్ పల్లి చాకల్ వాని పల్లి, పిడెంపల్లి, కందెన్ పల్లి, లోకుర్తి గ్రామాలకు ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దామరగిద్ద మండల ఏ.ఈ.అనిల్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



**కోస్గి మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా సంఘం కృషి చేస్తున్నదని టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కోస్గిలో జరిగిన టీయూ డబ్ల్యూజే సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల స్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణలోకి తీసుకుని సమస్యల పరిష్కారనికి సంఘం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు రాష్ట్ర నాయకత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. జర్నలిస్టుల కు కావలిసిన హెల్త్ కార్డులు, వారి పిల్లలకు ప్రైవేట్‌లో ఉచిత విద్య,ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం కోస్గి మండల శాఖ అధ్యక్షుడుగా మూలింటి శంకర్, ఉపాధ్యక్షుడు సమీర్, ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్,కార్యదర్శి దత్తు, రషీద్, కోశాధికారి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కోశాధికారి మధు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యవర్గ సభ్యుడు రఘు, జిల్లా ఉపాధ్యక్షుడు మాసుల వెంకట్, జిల్లా కార్యదర్శి అజీజ్,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్. రమేష్ గౌడ్ సంఘం నాయకులు సాల్మన్ రాజ్, మోహన్, రమణ రెడ్డి, కృష్ణ, రాజేందర్, మల్లేష్, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య పెళ్లి కొడుకు పై శాంతినగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రమైన శాంతినగర్ పట్టణానికి చెందిన షేక్ నౌషీన్ అనే మహిళ షేక్ తాహిర్ అనే వ్యక్తి నిత్య పెళ్ళికొడుకుల అమెరికాకు చెందిన ఒక అమ్మాయితో పెళ్లి చేసుకుని, మళ్లీ ఇంకొక అమ్మాయి తో పెళ్లి చేసే క్రమంలో బయటపడ్డ విషయాన్ని శాంతినగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. వనపర్తి జిల్లా ఆత్మకూర్ కు చెందిన షేక్ నజీర్ మియా కుమారుడైన షేక్ తాహీర్ తో 27-3 -2022 న నాకు ఆయనతో వివాహం జరిగిందని, 18-9-2017 న అతనికి అమెరికా చెందిన సన్నీ అనే అమ్మాయితో పెళ్లి జరిగిందని ఈ విషయాన్ని గోప్యంగా ఉంచి తనను పెళ్లి చేసుకున్నాడని, ఇదే తరహాలోనే ఇంకొక పెళ్లికి సిద్ధమైన క్రమంలో మా తల్లిదండ్రులకు తెలుపగా వారు ఆరా తీసి పంచాయతీ పెట్టి నన్ను మెట్టింటికి పంపారని తీరా చూస్తే అతని నన్ను కొట్టడం హింసించడం చేస్తున్నడంతో ఈ విషయం కూడా శాంతినగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ నా భర్త తాహర్ ఇంకా కొంతమందిపై కేసు నమోదు చేశారని, నిత్య పెళ్లి కొడుకుల పెళ్లిలను చేసుకొని అమ్మాయిల బ్రతుకులతో ఆటాడుతున్నాడని, మా నాన్న అతనికి పెళ్లి కానుకలుగా 200 గ్రాముల గోల్డ్, బుల్లెట్ వాహనం కొరకు మూడు లక్షలు, కట్నం కింద పది లక్షల నగదు, బ్రీజా కారు కొరకు 12 లక్షలు వివాహ సమయంలో మా నాన్న జహంగీర్ ఇచ్చాడని ఈ విషయాన్ని కూడా శాంతినగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని గతంలో అక్కడున్న ఎస్ఐ నిందితులకు వత్తాసు పలుకుతున్నాడని మంగళవారము జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు, తమకు న్యాయం చేయాలని ఆమె జిల్లా ఎస్పీని కోరారు.

# పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం, అనైతికం

### - ఎస్.రాజేందర్ రెడ్డి బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం, అనైతికమని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, నారాయణపేట బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వడానికి ముందు నుంచి కూడా లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల తండా, దుద్యాల, పోలేపల్లి, హకీమ్ పేట గ్రామస్తులు వ్యతిరేకం వ్యక్తం చేస్తూ వస్తున్నారని ఆయన అన్నారు. అందులో భాగంగా ఆయా గ్రామాల రైతులు నాలుగు నెలలుగా నిద్రహారాలు మాని స్వచ్ఛందంగా ధర్నాలు, ఆందోళనలు వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగిందని అన్నారు. ఆయా సందర్భాల్లో ఒక ప్రజాప్రతినిధిగా, ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డి రైతులకు మద్దతు తెలిపి సంఘీభావం కూడా తెలియజేయడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా బాధితుల తరపున పాద యాత్ర కూడా చెప్పట్టేందుకు శ్రీకారం చూడితే కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో బలవంతంగా పోలీసులు అడ్డుకోని పోలీసు స్టేషన్ కు తరలించి పాదయాత్రను భంగం చేశారని అన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు వల్ల భూములు కోల్పోయే వారి తరపున పోరాట సమితి నాయకుడి కాల్ లిస్టులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి 42 సార్లు మాట్లాడినట్లుగా కాంగ్రెస్ నాయకులు - పోలీసు అధికారులు చెబుతూ, అధికారులపై దాడి కేసులో పట్నం నరేందర్ రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ రోజు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. పోలీసులు వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్లో పనిచేస్తున్నారని, అందుకు నిదర్శనమే అధికారులపై దాడి ఘటనలో ఎంతటి పెద్దవారు ఉన్నా వదిలిపెట్టేది లేదని నిన్న రాత్రి ఢిల్లీలో ముఖ్యమంత్రి చెప్పడం ఈరోజు ఉదయమే ‘జీ హుజూర్’ అంటూ పోలీసులు ఆచరణలో పెట్టడం వెంట వెంటనే జరిగిపోయాయని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు, ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యే అయినా పట్నం నరేందర్ రెడ్డికి ఆ ప్రాంత వాసులు తమ సమస్యలను ఫోన్లో తెలియ చేస్తుంటారని అందులో భాగంగానే ఫార్మా బాధితులు కూడా గత నాలుగు నెలలుగా ఫోన్లో తమ సమస్యలు చెబుతుండవచ్చునని, న్యాయబద్ధంగా చేస్తున్న తమ ఆందోళనకు మద్దతు తెలియజేయాలని కోరి ఉండవచ్చుని అంతమాత్రానా అధికారుల దాడి వెనుకల పట్నం నరేందర్ రెడ్డి ప్రోత్బలం ఉందని చెబుతూ అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గ సమస్యలపై, ముఖ్యంగా ఫార్మా బాధితుల తరపున ఎప్పటికప్పుడు ప్రజల తరపున గళం ఎత్తుతున్న పట్నం నరేందర్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేని ఫోర్ బ్రదర్స్ నయనా, భయనా బెదిరించి వచ్చే ఎన్నికల్లో తమకు ప్రధాన ప్రత్యర్థి గా నరేందర్ రెడ్డి పోటీలో ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఉందని ఆరోపించారు. ఎక్కడైనా గాని ఏవైనా కంపెనీలు ఏర్పాటు చేయాదలిస్తే, ఆయా కంపెనీల యజమానులే వారికి కావాల్సిన భూములను వారే స్వయంగా రైతులకు నచ్చ చెప్పి వారి పూర్తి ఆమోదంతోనే తమకు కావలసినంత భూములను తీసుకొని ఆయా భూముల్లో కంపెనీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కానీ కొడంగల్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ కోసం ప్రభుత్వమే దగ్గర ఉండి అధికారులతో ఒత్తిడి చేయించి రైతుల నుంచి బలవంతంగా భూములు ఇప్పించేందుకు ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఫార్మా పేరుతో రైతుల నుంచి భూములు లాక్కోవాలని చూస్తున్న ప్రభుత్వం అసలు అక్కడ నిజంగా ఫార్మా కంపెనీ పెడుతుందా లేక ఫోర్ బ్రదర్స్ లబ్ధి కోసం ఇవన్నీ చేస్తున్నారా అనే అనుమానాలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు రైతులకు, రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాల్సి ఉందని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ

### - జిల్లా వ్యాప్తంగా 124 పాఠశాలల్లో మూడు నెలల పాటు కరాటే శిక్షణ



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ- విద్యార్థులకు ఆత్మ రక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో.. మూడు నెలల పాటు ఉచితంగా కరాటే శిక్షణ అందించడం జరుగుతుందని.. అందులో భాగంగా మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ సయ్యద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం గోపాలచారి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 124 పాఠశాలలను ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. కరాటే కోచులకు గౌరవభృతిని అందించి.. విద్యార్థినిలకు పూర్తి ఉచితంగా కరాటే శిక్షణను అందిస్తోందని, విద్యార్థినిలు ఏదైనా ఆపత్కర సమయాలలో తమను తాము రక్షించుకునే విధంగా కరాటే శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. మూడు నెలల పాటు, వారానికి మూడుసార్లు కరాటే శిక్షణ ఉంటుందని.. విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కరాటే మాస్టర్ సయ్యద్ ఇస్మాయిల్ విద్యార్థినిలకు కరాటే శిక్షణలో భాగంగా మెళకువలను నేర్పించారు.ఈ కార్యక్రమంలో యస్.యం సి చైర్మన్ టింగిలి పద్మమ్మ, పిఈటి రాజేశ్వరి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోనిశ్రీ పడమటి అంజనేయ స్వామి దేవాలయంలో ధర్మ రక్ష నిధి భవద్గీత కంఠస్థ పోటీలు కరా పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మక్తల్ ప్రఖండ స్థాయి శ్రీ మత్ భగవద్గీత శ్లోకల కంఠస్థ పోటీలు ఈనెల 25న ఉదయం 9:30 కు షిరిడి సత్యసాయి మందిరము రాయచూరు రోడ్డు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని దైవభక్తిని అందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ మత్ భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించుతున్నది విద్యార్థులలో స్వచ్ఛమైన ఉచ్ఛరణ శక్తిని పెరగడమే కాకమానసిక భౌదీక వికాస్వమునకు భగవద్గీత పట్టణము ఉపయోగపడుతున్నది ఈ సంవత్సరము కూడా పంచమాధ్యాయం కర్మ సన్యాస యోగంలోని విద్యార్థులకు శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించుచున్నాము. వివిధ పాఠశాలలలో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చుని శిశు స్థాయి వారు పూర్వ శిశు ఒకటి రెండు తరగతులు వారు ఒకటవ శ్లోకం నుంచి అయిదవ శ్లోకం వరకు, ప్రాథమిక స్థాయి వారు మూడు నుండి ఐదవ తరగతి వారు ఒకటవ శ్లోకం నుండి పది శ్లోకాలు, మద్యమిక స్థాయి వారు ఆరు నుండి ఏడవ తరగతి వారు ఒకటవ శ్లోకం నుండి పదిహేను శ్లోకాలు, ఉన్నత స్థాయి వారు ఎనిమిది నుండి పది తరగతి, కళాశాల స్థాయి వారు ఒకటవ శ్లోకం నుండి ఇరవైతొమ్మిది శ్లోకాలు, కంఠస్థం చేయాల్సి ఉంటుందని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ .బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ పసుపుల భీమేష్ వి.హెచ్. పి పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు. బజరంగ్ దళ్ ప్రఖండ సాహసంయోజక్ రాహుల్. ధర్మరక్షణ ప్రముఖ్ పసుపుల శివ ఇతరతులు పాల్గొన్నారు

## ఎక్కడి కక్కడే బిజెపి నాయకుల అరెస్ట్ - జిల్లా అధ్యక్షుడి హౌస్ అరెస్ట్ - ఖండించిన నామాజీ




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామాన్ని సందర్శించేందుకు వెళుతున్న బిజెపి నాయకులను పోలీసులు ఎక్కడి కక్కదే అరెస్ట్ చేశారు.బుధవారం ఉదయం నారాయణపేట నుంచి బయలు దేరిన బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సత్యరాఘుపాల్,జిల్లా నాయకులు గోపాల్ రావు,వెంకటయ్యలను దామరిగిడ్డ మండల కేంద్రంలో పోలీసులు అడ్డుపడి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అలాగే బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు%శీ% ఓబీసీ మో ర్చా రాష్ట్ర నాయకుడు కే.శ్రీనివాసులు ఇతర నాయకులను కోటకొండ లోని అధ్యక్షుని ఇంట్లోనే హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనలోనూ నియంత పాలన సాగిస్తున్నారని విమర్శించారు.అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తూ ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సొంత నియోజకర్గంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఎద్దేవా చేశారు.దీనికి డి ఎం రేవంత్ రెడ్డి అనుభవించక తప్పదు అని హెచ్చరించారు.

## పట్నం నరేందర్ రెడ్డిని అరెస్టు అక్రమం

**- బేసిరతుగా విడుదల చేయాలని బిఆర్ఎస్ నాయకుల ధర్నా**



**కోస్గి మేజర్ న్యూస్:**మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అక్రమ అరెస్టు చేయడం దుర్మా ర్గమని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఆ దివారం కోస్గి పట్టణంలోని శివాజీ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న వారిని అరెస్టులు చేయడం దారుణమని అన్నారు. పచ్చని పొలాల్లో ఫార్మసిటీ పేరిట చిచ్చు పెట్టడమేనా ప్రజాపాలనా, అర్ధరాత్రి రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు. ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు, కేసులు, నిర్బంధాలతో అణిచివేయలేరని ప్రజాక్షేత్రంలోనే ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.పోలీసులు అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శాసం రామకృష్ణ, వెంకట్ నర్సింలు, కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సాయిలు, కోనేరు సాయప్ప, మాజీ ఎంపిటిసి పోషప్ప,తూము మాధవరెడ్డి, నిరంజన్ రెడ్డి, బెజ్జు నర్సింలు, చెన్నకేశవులు, కోస్గి మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపన్ పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** మండలం లోని బాపన్ పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీ సిఎం డైరెక్టర్ విండో చైర్మన్ పుట్టి ఈదప్ప పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొని రోజుల వ్యవధిలోనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తుందన్నారు. సన్న రకాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు శరణ్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ యువనాయకుడు అభిలాష్ గ్రామ మాజీ సర్పంచ్ తిప్పన్న ప్రవీణ్ మాజీ ఎంపిటిసి శేఖర్ మండల నాయకులు, బాల్ రెడ్డి గవినోల హనుమంతు, లక్ష్మణప్ప మాజీ సర్పంచ్, జల్లలాప్ప ఉపసర్పంచ్, బసపల్ల వెంకటప్ప మాజీ వార్డ్ మెంబర్, ఊర బాయి వెంకటప్ప, అంజప్ప కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ హరిజన స్కూల్ విద్యార్థి ప్రభంజనం

**- ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థి, విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు**



**అలంపూర్ మేజర్ న్యూస్ :** బుధవారం రోజు జరిగిన ఉపన్యాస పోటీలలో మూడో బహుమతి గెలుచుకున్న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అలంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న ఎల్లో శివ నాగరాజు అనే విద్యార్థి ఉపన్యాస పోటీలలో మూడవ బహుమతి గెలుచుకోవడం జరిగిందని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థిని అభినందించారు. పాఠశాలలో నాగరాజ్ అనే విద్యార్థి అనేక ఉపన్యాస పోటీలలో చురుకుగా పాల్గొంటూ విద్యార్థులతో అనేక పోటీలలో పాల్గొని ముందుకు దూసుకు వెళ్లేవాడని ఉపాధ్యాయులు విద్యార్థిని గతంలో అనేకమంది అభినందించారు. ఉపన్యాస పోటీలలో మూడవ బహుమతి గెలుచుకున్న ఎల్లో శివ నాగరాజు అనే విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమరేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఎల్లో శివ నాగరాజును అభినందించి అతని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ముందుకు వెళ్లాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు**

**- గురుకులాల జోనల్ క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రధానం**







**లింగాల,మేజర్ న్యూస్:** క్రీడల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ క్రీడాకారుల ఉన్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేయూతనందిస్తున్నదని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు.మండల కేంద్రమైన లింగాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడా మైదానంలో జరుగుతున్న గురుకులాల పదవ జోనల్ క్రీడలను మూడవ రోజు బుధవారం పరిశీలించారు. అథ్లెటిక్స్ విభాగంలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ప్రిన్సిపాల్ బాలస్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి రాష్ట్ర జాతీయ స్థాయిలో తీసుకుని రావడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. గెలుపోటములు సహజమని ప్రతి ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని తదుపరి గెలుపు సాధించేందుకు కృషి చేయాలి అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలో జోనల్ క్రీడలు నిర్వహించడం వల్ల ఈ ప్రాంతంలో క్రీడాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో పోటీలు జరిపిస్తూ ఈ ప్రాంత ప్రతిష్టను మరింత పెంచిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో సుమారు పది లక్షల వ్యయంతో లింగాల గురుకుల క్రీడా మైదానాన్ని మరింత బాగు చేయడానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ప్రిన్సిపాల్ బాలస్వామి మాట్లాడుతూ ఏడవ జోనల్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 13 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల నుండి సుమారు 1105 మంది విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి వచ్చారని వెల్లడించారు. ఎంతో విశాలమైన క్రీడా మైదానం లింగాల గురుకుల పాఠశాలకు ఉండడం ఒక వరమని అన్నారు.రంగినేని శ్రీనివాసరావు గురుకుల కళాశాల ప్రాంగణాన్ని, క్రీడా మైదానాన్ని చదును చేయించడం, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులకు మౌలిక వసతులను కల్పించడం ఆదర్శనీయమని అన్నారు.అనంతరం అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలస్వామి, జోనల్ క్రీడల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదిబాబు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య,ఉల్లంగొండ్ల రాజు, మల్లయ్య,మల్లేష్,శివ, గుత్తి వెంకటయ్య ,జనార్ధన్, లక్ష్మణ్ సాగర్, సామాజిక కార్యకర్త బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**- జాతీయ సేవా పథకం ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అలవడుతుంది - పియు వీసీ ఆచార్య శ్రీనివాస్**



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో డిగ్రీ , పీజీ మొదటి సంవత్సర విద్యార్థులకు బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, జాతీయ సేవా పథకం భారతదేశంలో విద్యార్థుల కోసం రూపొందించబడిన ఒక స్వచ్ఛంద సేవా ప్రణాళిక అని, విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా, సేవలో భాగస్వాములైన వారికి మానవీయ విలువలు నేర్పి, సమాజం పట్ల బాధ్యతను పెంచి, ఆత్మవిశ్వాసాన్ని, సేవా దృక్పథాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఎన్.ఎస్.ఎస్ కార్యకర్తగా ఉన్న విద్యార్థి సామాజిక కార్యకర్తగా, సమర్ధ వంతమైన నిర్వాహకునిగా, నాయకునిగా, వ్యక్తిత్వ వికాస నిపుణులుగా, ఆత్మస్థైర్యంతో ఎలాంటి గడ్డు పరిస్థితులనైనా ఎదుర్కొనే విధంగా తయారవుతారని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు, సామాజిక బాధ్యత కలిగి ఉండి,సమాజంలో ఉన్న మానసిక రుగ్మతలన్నిటిని రూపుమాపాలని, సమ సమాజ నిర్మాతలు కావాలని, ఈ పథకం ద్వారా భారతదేశంలోని భిన్న సంస్కృతులను గౌరవించే సాంప్రదాయ అలవడుతుందని, భిన్నత్వంలో ఏకత్వం అలవడుతుందని అన్నారు.ముఖ్య వక్త డా శ్రీనాథ చారి మాట్లాడుతూ, చదువు సంపద సృష్టించి, సంస్కారం నేర్పాలని, యువత ఒక మంచి లక్ష్యం కోసం పని చెయ్యాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ డా భూమయ్య మాట్లాడుతూ ,జాతీయ సేవ పథకం 1969 లో కేంద్ర యువజన శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారాని, కొఠారి కమిషన్ సూచన మేరకు యూనివర్సిటీ స్థాయి లో ఎన్ ఎస్ ఎస్ ఉండాలని ప్రతిపాదించిందని, దీని ద్వారా నాయకత్వలక్షణాలు అలవడి ఎంపీ లు, ఎమ్మెల్యే లు అయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ, ప్రిన్సిపాల్స్ డాక్టర్ చంద్ర కిరణ్, డాక్టర్ నూర్జహాన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ అర్జున్ కుమార్ డాక్టర్ డాక్టర్ శివకుమార్ సింగ్, డాక్టర్ చిన్నా దేవి డాక్టర్ ఈశ్వర్, జ్ఞానేశ్వర్, ,సుహాసిని, సదా శివయ్య, జగన్ మోహన్,బోధనేతర సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కళాజాత ప్రదర్శనలు



**పాలమూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వరంగ సంస్థలను పరి రక్షించాలని కోరుతూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని అమరవీరుల స్థూపం చౌరస్తాలో ఎల్ఐసీ ఉద్యోగులు, ప్రజా నాట్య మండలి కళాకారుల కళాజాత ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. "ప్రజాధనం ప్రజా వినియోగం కోసం" అనే





నినాదంతో ఎల్ఐసి విశిష్టతను, ప్రభుత్వ రంగాల ప్రాముఖ్యతను నాటికలు, నృత్యం ద్వారా కళ్లకు కట్టినట్టు వివరించారు. ఎల్ఐసి ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు ఆట-మాట-పాటలతో చక్కగా వివరించారు. కార్యక్రమంలో కళాకారులు కళ్యాణ్, మారెన్న, రాములు, రఘు, వెన్నెల,అర్చన పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన అధికారులు



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె, కొంకనివాని పల్లెలో జరుగుతున్న సర్వేను తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎన్యుమారెటర్స్ కు సూచిస్తూ సర్వేలో తప్పులు లేకుండా చేయాలని, క్లుప్తంగా కుటుంబ సభ్యుల యొక్క వివరాలను పూర్తిగా సేకరించి రికార్డులలో నమోదు చేసుకోవాలని ఆదేశించారు. కుటుంబ ఇంటి సర్వేను చేస్తున్న ఎన్యుమారెటర్స్ లందరూ ప్రతి ఇంటింటిని సందర్శించి పూర్తి వివరాలను సేకరించాలని రవికుమార్ సూచించారు. గ్రామాలలో సర్వే చేస్తున్న ఎన్యుమారెటర్స్కు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎన్యుమారెటర్స్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం చిన్నరాజ మూరు గ్రామం లో సూర్య పత్రిక విలేకరి రవి బామ్మర్ది శివప్ర సాద్, శిరీష వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్, మండల అధ్యక్షులు జెట్టి నర్సింహా రెడ్డి, మార్కెట్ చైర్మన్ నరేందర్, చిన్నరాజమూరు బి. ఆర్. ఎస్ నాయకులు గోవర్ధన్, శ్రీను, సుభాష్, నవీన్, నాగేష్, నవీన్ కుమార్, రాఘవలు, అనిల్, రాము, హన్మంతు, సాయిరాం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీటీవీ ఏర్పాటుతో నేరాలు అదుపు - ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో నేరాలు అదుపు చేసేందుకు సత్వర సమాచార సేకరణకు సీసీటీవీ కెమెరాలు ఉపయోగపడతాయని స్థానిక ఎస్సై బి నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిసివి టీవీ కెమెరాలు ఏర్పాటు విషయంపై స్థానిక రక్షకబట నిలయం ప్రాంగణంలో గ్రామ పెద్దలకు, ప్రజలకు, వ్యాపారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించి నేరాలు నిరోధించడంలో పోలీసు శాఖ వారికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దు : యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** మండల ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక కుటుంబ సర్వేను ఆసరాగా తీసుకొని కొంత మంది సైబర్ నేరగాళ్లు మీ చరవానికి ఓటిపి వచ్చిందని ఓటీపీని మాకు చెప్తే మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి ఇలాంటి మోసపూరితమైన మాటలు చెప్తారని ఆలాంటి వాటికి మోసపోవద్దని తెలిపారు. ఎలాంటి ఓటీపీలను ఏటీఎం నెంబర్లను, ఆధార్ నెంబర్లను గుర్తు తెలియని వ్యక్తులు చరవని ద్వారా అడిగిన ఎవరు కూడా మీకు సంబంధించిన వివరాలను ఇవ్వొద్దని యస్.ఐ మండల ప్రజలకు తెలుపడం జరిగింది. అదేవిధంగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడపవద్దని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ తప్పకుండా ఉపయోగించాలని వాహనదారులకు తెలిపారు. వాహనాలకు సంబంధించి తగిన పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలని ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని యస్.ఐ తెలిపారు.

## కొన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూరు మేజర్న్యూస్:** వరి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని మిల్లులు, గోదాములకు తరలించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జిల్లాలోని మద్దూర్ మండలం పల్లె గడ్డ తండా, దోరేపల్లి తండాలలో ఐకెపి ఆధ్వర్యంలో గ్రామైక్య సహకార సంఘాల సభ్యులు ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో రోజుకు ఎన్ని క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని మహిళా సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చిన రైతులతో కలెక్టర్ కాసేపు పంట దిగుబడి గురించి మాట్లాడారు. కేంద్రాల ఆవరణలో ఆరబెట్టిన రైతుల ధాన్య%శీ% కుప్పల వద్దకు వెళ్లి తేమశాతాన్ని చూశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వీలైనంత తొందరగా కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలన్నారు. కేంద్రాలలో అవసరమైన కాంటాలు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పల్లెగడ్డ తండా కేంద్రానికి అవసరమైన యంత్రాలను ఎందుకు సమకూర్చలేదని జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలమణితో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైనవన్నీ వెంటనే పంపించాలని ఆదేశించారు. మద్దూరు మండలంలో మొత్తం ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, ప్రస్తుతం ఎన్ని ప్రారంభించారని కలెక్టర్ విచారించగా మండలం మొత్తానికి 18 కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, ప్రస్తుతానికి 15 కేంద్రాలను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. మిగతా మూడు కేంద్రాలను కూడా వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఐకెపి, మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు సమన్వయం చేసుకుని కొనుగోలు కేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలని ఆమె సూచించారు.

***సర్వే ను పరిశీలించిన కలెక్టర్..*** కలెక్టర్ మద్దూరు మండల కేంద్రంలోని ఓ ఇంటి వద్ద ఎన్యుమరేటర్స్ చేస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సర్వేలో ఏమైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఒక ఇంటి సర్వే పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగారు. చిన్న కుటుంబాలకు 10 నిముషాలు, పెద్ద కుటుంబాలకు 20 నిమిషాల సమయం పడుతుందని అక్కడి ఎన్యుమరేటర్ కలెక్టర్ కు తెలిపారు. మద్దూరు మండలంలో ఎన్ని ఈ బీలు ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా, మండల కేంద్రంలో 18, మండల%శీ% మొత్తానికి 138 ఈ బీలు ఉన్నాయని ఎంపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం దేవరాజ్, మద్దూరు ఎంపీడీవో నరసింహారెడ్డి ఐకెపి ఉద్యోగులు పాల్గొన్నారు

## గాంధీ బాటలో సత్యశోధనకై 1000 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్న విశ్రాంత జిల్లా విద్యాధికారి విజయ కుమార్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఆధ్వర్యంలో విశ్రాంత జిల్లా విద్యాధికారి డాక్టర్ శివార్చక విజయకుమార్ పిల్లల భవిష్యత్తు కోసం100 రోజులు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్రను అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని అలంపూర్ జోగులాంబ దేవాలయం నుంచి ప్రారంభమై,జనవరి 12 స్వామి వివేకానంద జయంతి వరకు అచ్చంపేట ఉమామహేశ్వరం దేవాలయంతో ముగియనున్నది.నిన్న బుధవారం నవాబుపేట్ సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, నవాబుపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను విద్యార్థులను ఉద్దేశించి సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నా పాదయాత్రలో సమాజంలో నైతిక ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్య పెంపొందించేందుకు, మద్యం మత్తు మందుల వాడకం నివారించుట,స్వదేశీ వైద్యమును ఆదరించుట,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించుట, ప్రకృతి పర్యావరణం జీవవైవిధ్యాన్ని కాపాడుట,సత్యం అహింస పునాదులుగా సమసమాజ స్థాపనకై చేస్తున్నానని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోని తయారవుతుంది కనుక విద్యార్థులలో అవగాహన కల్పిస్తూ నా పాదయాత్ర కొనసాగుతుంది అన్నారు,ఈ కార్యక్రమంలో నవాబుపేట్ విద్యాధికారి నాగ్య నాయక్, నవాబుపేట్ సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు చిగుళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, కార్యనిర్వాహక కార్యదర్శి చౌదరి వెంకటేశ్వరప్ప, పండరీనాథ్, వేణునాదం, శేఖరయ్య, శివస్వామి, భీమయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుధారాణి, మల్లేష్, కొండయ్య, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంచార్జ్ ఎస్ఓ దుర్గాదేవి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా ప్రభుత్వ రంగాలను కాపాడాలి

### - సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జోనల్ కార్యదర్శి జి.తిరుపతయ్య



**పాలమూరు మేజర్న్యూస్:** సామాజిక బాధ్యతగా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జోనల్ కార్యదర్శి జి తిరుపతయ్య పిలుపునిచ్చారు. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఆ సంస్థ 13వ మహాసభల సందర్భంగా బుధవారం మహబూబ్నగర్ పట్టణంలోని న్యూటౌన్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన " ప్రజాధనం ప్రజా వినియోగం కోసం " అవగాహన కళాజాత కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జీవిత బీమా రంగ సంస్థ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మౌలిక వసతుల కోసం 35 లక్షల కోట్లు పెట్టుబడులు అందించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ బ్యాంకులు ఇన్సూరెన్స్ సంస్థలను ప్రైవేటీకరించే విధానాలను పాలకులు మానుకోవాలనుకోరారు. ఏటా ఎనిమిది లక్షల కోట్ల ఆదాయంతో దేశంలో అగ్రగామిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసి లో ప్రజలంతా పాలసీలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజనల్ ఉపాధ్యక్షులు మద్దిలేటి,గిరిధర్, గణేష్, ఉపాధ్యక్షులు వి రాజేశ్వర్, మహబూబ్నగర్ బ్రాంచ్ కార్యదర్శి జీ కరుణాకర్ గౌడ్, నాయకులు సాయిబాబా, ఆనందం, సిఐటియు, ఐఎన్టియుసి, ఏఐటీయూసీ, టీఎస్ యుటిఎఫ్, తెలంగాణ రిటైర్డ్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్ ఫోరం, తెలంగాణ సాహితి, ఎస్ఎఫ్ఐ సంఘాల ప్రతినిధులు కురుమూర్తి, చంద్రకాంత్, రాములు యాదవ్, రవికుమార్, రాందాస్, జగపతిరావు, వల్లభాపురం జనార్ధన,ఎం.డి ఖాజా మైనుద్దీన్, ప్రశాంత్, భరత్, ఎల్ఐసి, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు మొబైల్ యాప్ ద్వారా మహిళలు సభ్యత్వం నమోదు చేసుకోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ఆదేశానుసారం టీపీసీసీ గద్వాల్ నియోజక సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధరూర్ రవి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధరూర్ రవి మాట్లాడుతూ మహిళలు విద్య ఆర్థిక రాజకీయ లక్ష్యంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తో మహిళలను బలబద్ధం బలోపేతం చేయడంలో భాగంగా కృషి చేయడంలో ముందుకు సాగుతుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు పోతుందని దీంతో మహిళలకు ఇప్పటివరకు ఉన్నటువంటి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకలు అమలు చేయడంలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు గృహ జ్యోతి,మహాలక్ష్మి పథకాలు అమలు చేస్తూ మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్వ శ్రీనివాసులు, కపత్రాల వెంకట్రాములు, జగదీష్, నాగమ్మ, పద్మమ్మ, మంజుల, సుజాత, తిప్పమ్మ, కుర్మన్న, గోపాల్, తదితరులు ఉన్నారు.

## నేడు ఉచిత డయబెటిక్ శిభిరం

**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఇండియన్ మెడికల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా ఆసుపత్రిలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు ఉచిత డయాబెటిక్ శిభిరం నిర్వహిస్తున్నట్లు ఐ యంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై మల్లికార్జున్, కార్యదర్శి డాక్టర్ ప్రసాద్ శెట్టి, కోశాధికారి డాక్టర్ గీత, తెలిపారు శిభిరంలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు ఈశిభీరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు

## నూతన సర్వీసులపై మీ సేవా నిర్వాహకులు అవగాహన కలిగివుండాలి

### - అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవు
### - ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ కుమార్

**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** మీ సేవ కేంద్రాల ద్వారా రాబోయే నూతన సర్వీసులపై మీ సేవా నిర్వాహకులు అవగాహన కలిగి ఉండాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ కుమార్ తెలిపారు. ఈఎస్డీ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని అన్ని మీ సేవా కేంద్రాల ఆపరేటర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈడీయం మాట్లాడుతూ మీ సేవా కేంద్రాల నిర్వాహకులు ప్రజలకి మెరుగైన సేవలు అందించాలి అని ఆలాగే ప్రతీ ఒక మి సేవ కేంద్రం అన్ని సర్వీసెస్ ద్వార ప్రజలకి అందుబాటులో ఉండాలి అని అలాగే ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సేవలకు ప్రజల నుండి రుసుము తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలాగే రాబోయే ఈ సమావేశంలో డిఎం రామ్మోహన్, జిల్లాలోని అన్ని మీ సేవా కేంద్రాల ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాలలో పాల్గొన్న తిరుపతి రెడ్డి



**కోస్గి మేజర్ న్యూస్:** కురుమ యాదవ సోదరులు జరుపుకునే సదరు ఉత్సవాలకు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి ఉత్సవాలకు హాజరై పాల్గొన్నారు. బుధవారం పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో కురుమ యాదవులను కలిసి ఉత్సవాలలో పాలుపంచుకున్నారు. అనంతరం కురుమ యాదవులు తిరుపతి రెడ్డికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ యాదవులు అత్యంత పవిత్రంగా సదరు ఉత్సవాలను జరుపుకోవడం వారి ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా కురుమ యాదవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యాదవ సోదరులు వేణుగోపాల స్వామి దేవాలయం నుండి శివాజీ చౌరస్తా వరకు దున్నపోతులతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ డోలు వాయిద్యాలతో ఘనమైన ర్యాలీని నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో జరిగిన సభలో కురుమ యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కురుమ యాదవులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటుచేసి ఆదుకోవాలని కోరారు. తెలంగాణలో అత్యధిక శాతం ఉన్న కురుమ యాదవులకు రాజకీయపరంగా తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సందర్భంగా కురుమ యాదవ సోదరులు వీరంపల్లి శ్రీనివాస్ యాదవ్, పూర్ణచంద్ర యాదవ్, యాదగిరి పటేల్, మన్నే నరేష్ యాదవ్, బసవరాజ్ యాదవ్, హనుమంతు యాదవ్, ముక్తిపాడు నర్సింలు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, రఘు వర్ధన్ రెడ్డి, నాగులపల్లి నరేందర్, కోడిగంటి హరికుమార్, బోగారం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్తి అబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం రేపు ప్రారంభ ఆహ్వానం

### - యం చత్రు నాయక్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ధర్తి అబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం రేపు ఉదయము 10 గంటలకు ప్రారంభ కార్యక్రమము పురస్కరించుకొని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి, మీటింగ్ హాల్, పాలకొండ, మహబూబ్ నగర్ నందు ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది కాబట్టి ఇట్టి కార్యక్రమనికి ఉమ్మడి జిల్లాలోని గల అన్ని గిరిజన సంఘ నాయకులు, మేధావులు, యువతి యువకులు, ఉద్యోగులు రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం చేయలని ఉమ్మడి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి , యం చత్రు నాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల కావలసిన భూసేకరణ సర్వేను వేగవంతం చేయాలి

### - అదనపు కలెక్టర్ కే సీతారామారావు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, మార్కండేయ, అచ్చంపేట ఎత్తిపోతల పథకం సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణలను వేగవంతంగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నీటిపారుదల రెవెన్యూ అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులపై సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా కల్వకుర్తి, వెల్దండ, వంగూర్ చారగొండ, తాడూరు, తెల్కపల్లి మండలాల్లో కొనసాగుతున్న ప్యాకేజీలు 27వ,28వ,29వ,30వలో గల 143 ఎకరాల భూసేకరణ సర్వే పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణను రెవెన్యూ అధికారులు, సాగునీటి ప్రాజెక్టుల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో భూములు కోల్పోతున్న రైతులకు అందవలసిన నష్టపరిహారాన్ని వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, ఎస్‌సీ సత్యనారాయణరెడ్డి, ఈఈలు, డీఈలు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, కేఎల్ఐ డిటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు ప్రజా వంచన పాలన

### - బీజేపీ రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా పాలన కాదని ప్రజా వంచన పాలన అని బిజెపి రాష్ట్ర నాయకుడు కే. రతంగ్ పాండురెడ్డి విమర్శించారు.బుధవారం పాలమూరు ఎంపి డికె. అరుణ లగచర్ల పర్యటన సందర్భంగా నారాయణ పేట నుండి బయలుదేరిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటనీ అన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్లకోసం కొడంగల్ నియోజకవర్గంలో మండలానికి 2,3 సమావేశాలు నిర్వహించిన ముఖ్యమంత్రి మరి ఈరోజు ఎందుకు మౌనంగా ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు లగచర్లలో భూమి సేకరణ కోసం అధికారులు వెళ్లిన సమయంలో ఏమి జరిగిందో జ్యూడిషియల్ విచారణ జరిపించాలని, అలాగే అక్కడి రైతులతో స్వయంగా ముఖ్యమంత్రి చర్చించి వారి అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇదే రకంగా అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాలను అడ్డుకున్న కేసీఆర్ గతి ఏమైందో ఒక్కసారి రేవంత్ రెడ్డి ఆలోచించాలని లేదంటే మీకు అదే గతి పడుతుందనీ హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గారు,జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్ జయశ్రీ నవలె తదితరులు ఉన్నారు

## గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ యం. మహేందర్ రెడ్డి పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, పారిశుద్ధ్య పనులు చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 8570 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు కలెక్టర్ అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందు హాజరుకావాలని ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షాలలోకి అనుమతించకూడదని అన్నారు. హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు కచ్చితంగా తీసుకొని రావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, రీజినల్ కో - ఆర్డినేటర్ రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిమోనియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### - జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని డాక్టర్ పద్మజ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక ఉప కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని డాక్టర్ పద్మజ తనిఖీ నిర్వహించారు.నవంబర్12 ప్రపంచ నిమోనియా దినోత్సవంలో భాగంగా,నిన్న బుధవారం రుద్రారం గ్రామాన్ని ఆమె సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ నిమోనియా అనేది ఎక్కువగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు,60 సం"లు దాటిన వారిని ఎక్కువగా ప్రభావితం చేస్తుందని,ఇది బ్యాక్టీరియా లేక వైరస్ కారణంగా సంభవిస్తుందని,5 సం"లోపు పిల్లల్లో 15 శాతం పిల్లలు మరణాలు ఉండటం భయపెట్టే అంశంగా ఉందన్నారు.అందుకే పిల్లలందరికీ వ్యాక్సినేషన్ చేయాలని,6 నెలల వరకు తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని,పొగకు దూరంగా ఉండాలని సూచించారు.నవాబుపేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తు డాక్టర్ రఫిక్ మాట్లాడుతూ నిమోనియాను త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభిస్తే నయమైతుందని సూచించారు. డాక్టర్ శ్రీజ, రమేష్, జయశీల, రజిత పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757